పీజీ కళాశాలలో స్ట్రాంగ్ రూంను పరిశీలిస్తున్న కలెక్టర్ ఉదయ్‌కుమార్

స్ట్రాంగ్ రూంలను పరిశీలించిన కలెక్టర్

కొల్లా పుర్ రూరల్, మార్చి 21: కొల్లాపూర్ పీజీ కళాశాలలోని ఈవీఎంల స్ట్రాంగ్ రూంలను గురువారం నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టక్ ఉదయ్‌కుమార్ పరి శీలించారు. కేంద్రఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు భద్రత, తదితర అంశాలపై క్షేత్రస్థాయి పరి శీలన చేశారు. అనంతరం తాసీల్దార్ కార్యాలయంలో ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లపై సమీక్షించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్, తాసీల్దార్‌శ్రీకాంత్ ఉన్నారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన జెడ్పీటీసీ

బక్కలింగాయపల్లిలో హైమాస్ట్ లైటును ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ

అచ్చం పేట రూరల్, మార్చి 21: ఎమ్మెల్సీ, ఎంపీ ఎన్నికల నిబంధనల ప్రకారం మండలంలో ఎక్కడా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారం భోత్సవాలు చేయ కూడదనే నిబం ధనలు ఉన్నా, లెక్క చేయ కుండా కొందరు ప్రజాప్రతిని ధులు త మ రాజకీయ ప్రయోజనాలే లక్ష్యంగా వ్య వ హరిస్తున్నారు. మండలంలోని బక్కలింగ య్యపల్లిలో బుధవారం అధికార పార్టీ జెడ్పీటీసీ ముడావత్ మంత్రియా నాయక్, ఇతర కాంగ్రెస్ నాయకులతో కలి సి హైమాస్ట్ లైట్లను ప్రారం భించారు. ఈ వి ష యమై ఎంపీడీవో బాల చుదర్ సృజనను వివరణ కోరగా పూర్తి వివరాలు తెలుసు కొని బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం జెడ్పీటీసీ మంత్రియా నా యక్ ను వివరణ కోరగా హైమాస్ట్ లైట్లు పనిచేస్తున్నాయో లేదో పరీక్షించామని, అధికారికంగా మేం ప్రారంభించలేదని ఎన్నికల కోడ్ తొల గిన అనంతరమే ఎమ్మెల్యే వంశీకృష్ణతో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రారంభిస్తామని చెప్పారు. ఎన్నికల కోడ్ నిబం ధనలను అతిక్ర మించిన జెడ్పీటీసీ మంత్రియానాయక్‌పై అధికారులు చర్య తీసు కోవాలని బీఆర్‌ఎస్ జిల్లా సీనియర్ నాయకులు రైతుబంధు సమన్వయ సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు పోకల మనో హర్, నాయకులు డిమాండ్ చేశారు.

వివాహేతర సంబంధానికి అడ్డొస్తున్నాడని..
కన్న కొడుకును కడతేర్చిన తల్లి

బిజినేపల్లి, మార్చి 21 : నవమాసాలు మోసి.. కనీపెంచిన కన్నతల్లి తన కొడుకును కడతేర్చిన ఘటన నాగర్‌కర్నూల్ జిల్లాలో చోటు చేసుకున్నది. పోలీసుల కథనం మేరకు.. బిజినేపల్లి మండలం అల్లీపూర్‌కు చెందిన రవీందర్, లక్ష్మికి ముగ్గురు సంతానం. ఇద్దరు గురుకుల పాఠశాలల్లో చదువుతుండగా.. చిన్న వా డైన హరికృష్ణ(11) మాత్రం తల్లిదండ్రులతో ఉండి స్కూల్‌కు వెళ్తున్నాడు. రవీందర్ మద్యానికి బానిసకావడంతో లక్ష్మి అదే గ్రామానికి చెందిన మరో వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకున్నట్లు తెలి సింది. బుధవారం మధ్యరాత్రి భర్త మద్యం మత్తులో నిద్రిస్తుండగా.. సదరు వ్యక్తితో లక్ష్మి సన్నిహితంగా ఉండడాన్ని ఆమె కొడుకు హరికృష్ణ గమనించాడు. తల్లిని నిలదీయడంతో వివాహేతర సంబంధానికి అడ్డు వస్తున్నాడని, ఆగ్ర హంతో అక్కడే ఉన్న రోకలిబండతో తలపై కొట్టింది. దీంతో కృష్ణ తీవ్రంగా గాయపడడంతో అనుమానం రాకుండా ఉండేలా బట్టలో చుట్టి ఇంటి సమీపంలోని నీటితొట్టిలో పడేసి ప్రమాదవశాత్తు మృతి చెందినట్లు చిత్రీకరించే ప్రయత్నం చేసింది. మరుసటి రోజు హరికృష్ణ కనిపించకపోవడంతో అనుమానం వచ్చిన చుట్టుపక్కల వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు ఘటనా స్థలానికి గాలించగా.. నీటితొట్టిలో బాలుడి మృతదేహన్ని గుర్తించి పోస్టుమార్టం నిర్వహించారు. లక్ష్మిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. బాలుడి తండ్రి రవీందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగ శేఖర్ రెడ్డి తెలిపారు.

పోస్టర్ విడుదల

అచ్చంపేట టౌన్, మార్చి 21: ఈనెల 23, 24తేదీల్లో విశాఖపట్నంలో జరిగే దివ్యాంగుల జాతీయ మహాసదస్సు వాల్‌పోస్టర్‌ను అచ్చం పేటలో మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సిం హగౌడ్, 13వ వార్డు కౌన్సిలర్ అంతటి శివ ఆధ్వర్యంలో గురువారం విడుదల చేశారు. దివ్యాంగుల హక్కుల చట్టం దేశవ్యాప్తంగా అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వ పెన్షన్ వాటా రూ.6వేలకు పెంపు, ఉద్యోగాల రిజర్వేషన్ 4శాతం అమలు, రాజకీయ రిజర్వే షన్ల సాధన డిమాండ్లతో సదస్సు ఏర్పాటు చేశారని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రాజ శేఖర్ తెలిపారు. కార్యక్రమంలో చిట్టిగోరి ఆంజనేయులు, చౌట మల్లేశ్, సైదులు, కుందేటి విజయ్, హైదర్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

నర్సరీలు, ఉపాధి పనులను పరిశీలించిన డీఆర్‌డీవో

తిమ్మాజిపేట, మార్చి 21: మండలంలో గురువారం డీఆర్‌డీవో ఓబులేషు పర్యటించారు. మండల కేంద్రంతోపాటు, మరికల్ గ్రామాల్లో నర్సరీలు, ఉపాధి పనులను పరిశీలించారు. నర్సరీలో మొక్కలను సిద్ధంగా ఉంచాలని, పెరి గిన మొక్కలను మరోచోటికి తరలించాలని సూచించారు. మరికల్‌లో ఫారంపాండ్‌ను పరిశీలించి, కూలీలతో మాట్లా డారు. అనంతరం మండల కేంద్రంలోని ఈజీఎస్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఆయన వెంట ఎంపీడీవో లక్ష్మీదేవి, ఏపీవో సత్యనారాయణ, ఎంపీవో బ్రహ్మాచారి, ఈసీ తయ్యాబ్ తదితరులు ఉన్నారు.

ఆడబిడ్డలను సంరక్షించుకోవాలి

చార కొండ, మార్చి 21 : ఆడబిడ్డలను సంర క్షిం చుకోవాలని మహిళా ఎంపవర్‌మెంట్ జిల్లా అధికారి రేణుక అన్నారు. గురువారం మండల కేంద్రంలో అంగన్‌వాడీ కేంద్రంలోని బేటీ బచావో-బేటీ పడావో కా ర్యక్రమంలో భాగంగా ప్రజలకు అవగాహ న కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మా ట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయన్నారు. ఆడ పిల్లల సంరక్షణ, లింగ వివక్షత, స్త్రీ సంక్షేమ పథకాలు, సుకన్య సమవృద్ధి యోజన తదితర పథకాలపై ప్రజలకు వివరించారు. అదేవిధంగా గర్భిణులు, బాలింతలు తీసు కోవాల్సిన పౌష్టికా హారం, జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో టీచర్ వెంకటమ్మ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, GOUNI KARTHIK REDDY S/o GOUNI GOPAL REDDY, R/o H.No.3-33, Ramakrishnapur (V), Kothakota (M), Wanaparthy (Dist), T.S. hereby state that i have changed my name from GOUNI KARTHIK REDDY (Old name) to MULAMALLA KARTHIK REDDY (New name) S/o MULAMALLA GOPAL REDDY for all future records purpose.

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

మాస్ కాపీయింగ్ పాల్పడితే చర్యలు

- కలెక్టర్ ఉదయ్‌కుమార్
- పెద్దకొత్తపల్లిలో 'పది' పరీక్ష కేంద్రాల తనిఖీ

పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్ ఉదయ్‌కుమార్

పెద్దకొత్తపల్లి, మార్చి 21: పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు మాస్ కాపీయింగ్ పాల్పడితే కఠినంగా వ్యవహరించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఉదయ్‌కుమార్ అన్నారు. పెద్దకొత్తపల్లి మండలంలో స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న టెన్త్ పరీక్ష కేంద్రాన్ని గురువారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తాగు నీరు, మరుగుదొడ్ల సదుపాయం వంటి ఏర్పాట్లు, పరీక్షల నిర్వహణలో సమస్యలపై పరీక్షల చీఫ్ సూపరిం టెండెంట్‌ను అడిగి తెలుసుకున్నారు. కాపీయింగ్‌కు పాల్పడకుండా చూడాలని, పరీక్ష కేంద్రంలోకి సెల్‌ఫోన్లు, ఎల క్ట్రానిక్ వస్తువులను అనుమ తించ వద్దని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, జిల్లా విద్యాధికారి జిల్లా వ్యాప్తంగా 28 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసినట్లు తెలిపారు.

వంగూరులో..

వంగూరు, మార్చి 21 : మండల కేంద్రంలోని రెండు పరీక్ష కేంద్రాలైన ప్రభుత్వ బా లుర, బాలికల ఉన్నత పాఠశాలలల్లో పది పరీక్షలు ప్రశాంతంగా సాగుతున్నాయి. గురు వా రం నిర్వ హించిన ఇంగ్లిష్ పరీక్ష కోసం రెండు కేంద్రాల్లో కలిపి 240 మంది విద్యార్థులకు 240 మంది హాజరైనట్లు ఎంఈవో శంకర్‌నాయక్ తెలిపారు. పరీక్ష కేంద్రాల చుట్టు ప్రక్కలు 144సెక్షన్ అమలు వుండటంతో ఇతర వ్యక్తులు కేంద్రాల సమీపంలోకి వచ్చే అవకాశం లేనం దున మాస్‌కాపీయిం గ్‌కు విద్యార్థులు పాలుపడే అవకాశం లేదన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బం దులు తలెత్తకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

8మంది విద్యార్థులు గైర్హాజరు

కల్వకుర్తి రూరల్, మార్చి 21 : కల్వకుర్తి పట్టణం, మండలంలో గురువారం పదో వార్షిక పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. గురువారం పట్టణంలో ప్రభుత్వ ఉన్న త పాఠశాల, జెడ్పీబాలికల, జెడ్పీబాలుర ఉన్నత పాఠశాల, జేపీనగర్ సాంఘికసంక్షేమ గురుకుల పాఠశాల, మహా త్మాజ్యోతిబా పూలే బీసీ బాలికల వికాస్, శ్రీ చైతన్య పాఠశాలలో నిర్మల పాఠశాలలతో పా టు మండలంలోని మార్చాలలో జెడ్పీ ఉన్నత పాఠశాలలోని ఎనిమిది పరీక్షా కేంద్రాల్లో ఇంగ్లిష్ పరీక్షకు 1,741మంది విద్యార్థులకు 8మంది గైర్హాజరుకాగా 1,733 విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు ఎంఈవో బాసూనాయక్ పేర్కొన్నారు. ప్రభుత్వం శుక్రవారం పరీక్షలకు సెలవు ప్రకటించిందని శనివారం రోజు గణిత పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు.

కొనసాగుతున్న 'పది' పరీక్షలు

చారకొండ, మార్చి 21 : 'పది' పరీక్షల్లో భాగంగా జెడ్పీఉన్నత పాఠశాలల్లో పరీక్షలు ప్రశాంతంగా కొనసాగు తున్నాయి. గురువారం ఇంగ్లిష్ పరీక్షకు 202 మంది హాజ రైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ జహంగీర్ పేర్కొన్నారు. పరీక్ష కేంద్రం వద్ద 144సెక్షన్ అమల్లో ఉందని ఎస్సై రాజ శేఖర్ చెప్పారు.

ఇంగ్లిష్ పరీక్ష ప్రశాంతం

తిమ్మాజిపేట, మార్చి 21: పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. గురువారం ఇంగ్లిష్ పరీక్ష నిర్వహించారు. తెలుగుమీడియం ఉన్నత పాఠశాలలో 200మంది విద్యార్థులకు అందరూ హాజరయ్యారు. ఉర్దూ మీడియం పాఠశాలలో 125మందికి ఒకరు గైర్హాజరయ్యారని అధికారులు తెలిపారు. కేంద్రాల వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

నేటి నుంచి వట్టెం వెంకన్న బ్రహ్మోత్సవాలు

- 25న కల్యాణోత్సవం

ముస్తాబైన వెంకటేశ్వరస్వామి మూలవిరాట్

బిజినేపల్లి, మార్చి 21: మండలంలోని వట్టెం గ్రామ అడ్డగట్టుపై వెలసిన శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం 22నుంచి 27వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వ హిస్తున్నట్లు వ్యవస్థాపక సభ్యులు సందడి ప్రతాప్‌రెడ్డి తెలిపారు. ఉత్సవాలకు వచ్చే భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. 22న అలంకారం, రాజభోగ నివేదన, రక్షాబం ధనం, 23న సంతానార్థులకు గరుడ ప్రసాద వితరణ, ధ్వజస్తంభారా ధన, 24న నవకలశ స్నాపన, తిరుమంజనం, ఎదుర్కోళ్లు, 25న వేంక టేశ్వరస్వామి కల్యా ణోత్సవం, పూర్ణాహుతి, 26న నవకలశ స్నాపనం, రాజ భోగ నివేదన, కుంభ మండలాధారణ, 27న చక్ర తీర్థం, ముగింపు కార్యక్రమాలు ఉంటాయన్నారు.

గుండాలలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

వెల్దండ, మార్చి 21 : మరో దక్షిణకాశీగా ప్ర సిద్ధి చెందిన మండలం గుండాల గ్రామంలోని అంబరామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం నిత్యపూజ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వ హించారు. భక్తులు కుటుంబ సభ్యులతో కలిసివచ్చి కోనేరులో స్నానాలు ఆచరించి స్వామి వారిని దర్శించుకున్నారు. శివ పార్వతులకు ప్రత్యేక పూజలు నిర్వ హించి తమ మొక్కులను తీర్చుకున్నారు. జాతరలో ఆడపడుచులు గాజులు, ప్రసాదాలు, తినుబం డారాలను కొను గోలు చేస్తూ సందడి చేశారు. కార్యక్రమంలో ఈవో ప్రసాద్, అర్చకులు కృష్ణయ్య, బాలస్వామి, నర హరి, సంతోష్, సురేశ్, శివకుమార్ పాల్గొన్నారు.

నేడు కరెంటు కోతలు

కోడేరు మార్చి 21: మండలంలోని కోడేరు, తీగలపల్లి, మహాస ముద్రం 33కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలోని వ్యవసాయ బోరు బావులకు నేడు (శుక్రవారం) ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2గంటలకు వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏడీ చంద్రశేఖర్ గురువారం ప్రకటనలో తెలిపారు. ఆయా సబ్‌స్టే షన్ల పరిధిలో మరమ్మతులు చేస్తున్నామని, రైతులు సహకరించాలని కోరారు. మధ్యాహ్నం 2గంటల తర్వాత త్రీఫేజ్ కరెంటు సరఫరా చేస్తామని తెలిపారు.

నర్సాయపల్లిలో..

బల్మూర్, మార్చి 21 : మండలంలోని నర్సాయపల్లిలో శుక్రవారం ఉదయం 9నుంచి మధ్యాహ్నం 11గంటల వరకు విద్యుత్ సరఫరా నిలి పివేస్తున్నట్లు అధికారులు సుధాకర్, శ్రీను గురువారం తెలిపారు. గ్రామంలో వీధి లైట్లు వేయనున్నామని, గ్రామ పంచాయతీ అనుమతి ఉందని తెలిపారు.

రేపు తైబజార్, టెంకాయల వేలం

లింగాల, మార్చి 21: కోదండ రామస్వామి జాతర పురస్కరించుకొని ఈనెల 23న శనివారం తైబజార్, టెంకాయల వేలం పాట నిర్వ హిస్తున్నట్లు అర్చకులు రామాచార్యులు, శ్రీనివాసులు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు గురువారం ప్రకటనలో తెలిపారు.

కేసు నమోదు

బల్మూర్, మార్చి 21: మండలకేంద్రంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం అందడంతో, వెళ్లి సోదా చేయగా 23బీర్లు లభ్యమయ్యాయని, స్వాధీ నం చేసుకొని రాములు అనే వ్యక్తిపై కేసు నమోదు చేశామని ఎస్సై బాలరాజు తెలిపారు.

విద్యార్థులు క్రమశిక్షణతో నడుచుకోవాలి

- జిల్లా విద్యాధికారి గోవిందరాజులు

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న డీఈవో గోవిందరాజులు

నాగర్‌క ర్నూ టౌన్, మార్చి 21: విద్యార్థులు చిన్నప్పటి నుంచే క్రమశిక్షణతో మెలిగి, బాగా చదువుకోవాలని జిల్లా విద్యాధికారి గోవిందరాజులు అన్నారు. పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో గురువారం జాతీయ హరిత దళాలు, జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో బెస్ట్ అవుట్ ఫ్రమ్ వేస్ట్ ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాడి పడేసిన వస్తు వులతో ఉప యోగకరమైన వస్తు వుల తయారీలో ఉపాధ్యా యులు, విద్యార్థులు చాలా కృషి చేశారన్నారు. ఒకసారి వాడి పడేసిన ప్లాస్టిక్‌తో ఉపయోగకర మైన వస్తువులను తయారు చేస్తే కాలు ష్యాన్ని నివారించి పర్యావరణాన్ని పరిరక్షిం చవచ్చన్నారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తూడుకుర్తి విద్యార్థులకు ప్రథమ బహుమతి, నందివడ్డేమాన్ జెడ్పీహె చ్‌ఎస్‌కు ద్వితీయ బహుమతి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల నాగర్‌క ర్నూల్ విద్యార్థులకు తృతీయ బహుమతి, ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో పరీక్షల పర్య వేక్షణాధికారి రాజ శేఖర్‌రావు, జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, సెక్టోరియల్ అధికారి షర్ఫొద్దీన్, రాష్ట్ర ఎన్జీసీ కోఆర్డినేటర్ రాజ శేఖర్‌రావు ఉన్నారు.

వర్షపాత నమూనా కేంద్రం తనిఖీ

వర్షపాత నమోదు కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా గణాంక అధికారి లక్ష్మయ్య

లింగాల, మార్చి 21: స్థానిక తాసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఉన్న వర్షపాత నమోదు కేంద్రాన్ని గురువారం జిల్లా గణాంక అధికారి లక్ష్మయ్య సందర్శించారు. యేటా ఎంతశాతం వర్షపాతం నమోద వుతుందో తెలుసుకునేందుకు వర్షపాత నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో వర్షపాత నమోదు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ సర్వేయర్ ఉద యకుమార్, ఎంపీఎస్‌వో సైదానాయక్, ఏఆర్‌ఐ అని ల్‌కుమార్ పాల్గొన్నారు.

బల్మూర్‌లో..

బల్మూర్, మార్చి21: వర్షపాత నమూనా కేంద్రాన్ని గురువారం జిల్లా గణాంక అధికారి లక్ష్మయ్య సందర్శించారు. మండల కేంద్రం తాసీల్దార్ కార్యాలయంలోని కేంద్రాన్ని పరిశీలించి, వర్షపా తానికి సంబంధించిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఆయన వెంట డీటీ పర శురాయక్, అధికారులు ఉదయ్, ఆంజనేయులు, కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

పశుసంపదను కాపాడుకోవాలి

పెంట్ల వెల్లి, మార్చి 21 : పశుసంపదను కాపా డుకోవాలన్న సదుద్దేశంతో పశువైద్యశాఖ ఆధ్వర్యంలో ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేస్తున్నామని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ రమేశ్ అన్నారు. గురువారం శింగవరంలో పశువైద్య సిబ్బందితో కలిసి పశువులకు, గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. సిబ్బంది శివరాంనాయక్ ఉన్నారు.

తాడూరు మండలంలో..

తాడూరు, మార్చి 21 : మండల పరిధిలోని భలాన్‌పల్లిలో గురువారం పశువైద్య శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు జేఈవో రమేశ్ తెలిపారు. కార్యక్రమంలో రమేశ్, జ్ఞానయ్య, మల్లేశ్, మధు, ఈదమ్మ, నిరంజన్ ఉన్నారు.

వెల్దండలో..

వెల్దండ, మార్చి 21 : రోగాల బారి నుంచి పశువులను కాపాడుకుందామని మండల పశువైద్యాధికారి శ్యాంసుందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో పశువులకు గాలికుంటువ్యాధి నిరో ధక టీకాలు వేశారు. కార్యక్రమంలో సిబ్బంది నరేశ్‌రెడ్డి, రియాజ్, వెంకన్న, నరసింహ, ఫణీంధర్‌రెడ్డి, శ్రీను గోపాల మిత్రలు ఉన్నారు.

పెద్దకొత్తపల్లి మండలంలో..

పెద్దకొత్తపల్లి, మార్చి 21: మండలంలోని మరికల్‌లో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. డాక్టర్ మధు ఆధ్వర్యంలో డాక్టర్ ప్రభాకర్, ప్లాంట్ మేనేజర్ నాగ నూలు బ్రాంచ్ వారి సౌజన్యంతో టీకాలను వేయించారు.

పోలింగ్ కేంద్రాల్లో వసతులు కల్పించాలి

ఉప్పునుంతల, మార్చి 21: పోలింగ్ కేంద్రాల్లో కావాల్సిన వసతులను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఆర్డీవో మాధవి సూచించారు. గురువారం మండల పరిధిలోని పూరి యాతం డాలో ఏర్పాటు చేసిన సహాయక పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. మండలంలోని సీబీతండా, పూరి యాతండా, తిప్పాపూర్‌తండా, ఈర టోనీపల్లితండా, పిరట్వాన్‌పల్లితండా, గుట్టమీదితండా, గట్టుకాడిపల్లి, రంగంపేట, కొత్తరాంనగర్, కంసానిపల్లి తండాలను సహాయక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించినట్లు తెలిపారు. ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలో 3,830 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తాసీల్దార్ శ్రీకాంత్, ఆర్‌ఐ రాజేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

నేడు అక్రమ నిర్మాణాల తొలగింపు

చార కొండ, మార్చి 21 : అపర భద్రాదిగా పేరుగాంచిన సీతారామచంద్రస్వామి ఆలయ భూముల్లోని అక్రమ నిర్మాణలను హైకోర్టు ఆదేశాల తొల గించాలని శుక్రవారం కూల్చివేస్తున్నట్లు ఆలయ చైర్మన్ డేరం రామశర్మ, ఈవో రఘు తెలిపారు. దేవాలయ భూముల్లో అక్రమంగా నిర్మాణం చేప ట్టిన 34 ఇండ్లు, దుకాణాలు తొలగించాలని గతంలో హైకోర్టును ఆశ్రయించిన నేపథ్యంలో ఆదేశాలు జారీ అయ్యాయన్నారు.

వెన్నచర్ల ఉన్నత పాఠశాలకు ఉత్తమ బహుమతి



బహుమతిని అందుకుంటున్న విద్యార్థులు

పెద్దకొత్తపల్లి, మార్చి 21: జిల్లా కేంద్ర ంలో కాలుష్య నియంత్రణ మండలికి చెందిన జాతీయ హరితదళం, జిల్లా విద్యాశాఖ సంయుక్తంగా నిర్వహించిన ద బెస్ట్ అవుట్ ఆఫ్‌వేస్ట్ టెక్నీ షియ న్‌లో జిల్లాకు చెందిన 40 పాఠశాలలు ప్రదర్శనలు ఇచ్చాయి. దీంతో మండల పరిధిలోని వెన్నచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యున్న త ప్రతిభ కనబరిచి నాలుగో బహుమతి సాధిం చడంతో డీఈవో గోవింద రాజులు వి ద్యార్థులకు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను, రాజశేఖర్‌రావు, టీచర్ కవితలను ఎంపీపీ ప్రతా ప్‌గౌడ్ అభినందించారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

పంట పొలాల్లో ద్రవ జీవామృతంపై అవగాహన

బిజినేపల్లి, మార్చి 21: పంటపొలాల్లో ద్రవ జీవామృతం చేసే విధానంపై మండల పరిధిలోని మహదేవునిపేటలో రైతులకు గురువారం అవగాహన కల్పించారు. సేంద్రియ వ్యవసాయం వైపు రైతులను ప్రోత్సహించడం కోసం వాసవ్య సొసైటీ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ హెల్త్ మేనేజ్‌మెంట్ రాజేంద్రనగర్‌లో గో ఆధారిత ద్రవ ఘన జీవామృతాల తయారీలో శిక్షణ పొందిన మహదేవునిపేటకు చెందిన మహేశ్ పలువురు రైతులకు ఈవి ధానంపై అవగాహన కల్పించారు. వివిధ రకాల పంటలపై ఏ విధంగా వాడాలో వివరించారు. ఆసక్తి గల రైతులు ద్రవ, ఘన జీవామృతం తయారీ చేసుకోవాలనుకునే వారు మహేశ్‌ను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ రైతులు రాజేందర్‌రెడ్డి, నవీన్‌కుమార్ రెడ్డి, నారాయణచారి, శ్రీకాంత్, పలు వురు రైతులు ఉన్నారు. .

చందాపూర్‌లో మూడు ఇండ్లల్లో చోరీ

అచ్చం పేట రూరల్, మార్చి 21: మండలంలోని చందాపూర్‌లో దుండగులు నాలుగు ఇండ్లల్లో చోరీకి పాల్పడ్డారు. బాధి తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీను గౌడ్ కొత్తగా ఇంటి నిర్మాణం చేపట్టి కుటుంబ సభ్యులతో అక్కడే నిద్రిస్తున్నాడు. గురువారం తెల్లవారుజామున పాత ఇంటి తాళం పగులగొట్టి బీరువాలోని రూ.50వేలు, 2 తులాల బంగారం, 15తులాల వెండిని దుండగులు అపహరించారు. ద్విచక్ర వాహనాన్ని కూడా ఎత్తు కెళ్లారు. అలాగే ప్రవీణమ్మ అనే మహిళ ఇంట్లో చొరబడి రూ.10 వేల నగదు, మరో వ్యక్తి బాల్‌రెడ్డి ఇంట్లో కొంతనగదు అపహరించారు. అక్కడి నుంచి నర్సిరెడ్డి ఇంట్లో దొంగతనానికి ప్రయత్నించారు. ఈ విషయం తెలుసుకున్న అచ్చం పేట సీఐ రవీందర్, ఎస్సై రాములు చందాపూర్ గ్రామానికి చేరుకొని చోరీకి గురైన ఇండ్లను పరిశీలించారు. బాధి తులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. చోరీ విషయం తెలియడంతో గ్రామస్తులు భయాందో ళనకు గుర వుతున్నారు.

రేషన్‌కార్డు లేకున్నా ఆదాయం సర్టిఫికెట్ ఇవ్వాలి

తిమ్మాజిపేట, మార్చి 21: రేషన్‌కార్డు ఉంటేనే ఆదాయ ధ్రువీకరణ ఇస్తామని తాసీల్దార్ కార్యాలయంలో అంటున్నారని, కార్డు లేనివారి పరిస్థితి ఏమిటని స్వేరో నెట్‌వర్క్ జోగుళాంబ గద్వాల జోనల్ అధ్యక్షుడు విజయ్‌కుమార్ అన్నారు. చాలామంది పేదలకు వివిధ కారణాలతో రేషన్‌కార్డులు రాలేదని, ప్రభుత్వం ఇంకా కొత్త కార్డులు జారీ చేయ లేదన్నారు. అయితే అధికారులు మాత్రం రేషన్‌కార్డులో పేరు ఉన్న వారికే ఆదాయ ధ్రువీకరణ పత్రం ఇస్తామని అంటున్నారని పేర్కొన్నారు. దీనివల్ల మిగతా విద్యార్థులు నష్ట పోయే అవకాశం ఉందన్నారు. ఉన్నతాధికారులు స్పందించి ఆదాయం సర్టి ఫికెట్లు ఇవ్వాలని కోరారు.

అంగన్‌వాడీలో పోషణ పక్షోత్సవం

తిమ్మాజిపేట, మార్చి 21: మండలంలోని ఆవంచ అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం పోషణ పక్షోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ సరిత తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ క్యాంప్ విజయవంతం

కల్వకుర్తి రూరల్, మార్చి 21 : కల్వకుర్తి పట్టణంలోని ప్రశాంతి సన్నిధి సత్యసాయిమందిర్‌లో గురువారం మహి ళలకు ఎంఎన్‌జే దవాఖాన ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత క్యాన్సర్ డిటెన్షన్ క్యాంప్ విజయవంతమైంది. భగవాన్ సత్యసాయి శతజయంతి ఉత్సవం సందర్భంగా గురువారం 135 మంది మహి ళలకు క్యాన్సర్‌కు సంబంధించిన మూడు రకాల టెస్ట్‌లు ఉచితంగా నిర్వహించారు. వ్యాధి లక్షణాలు ఉన్నవారికి వైద్య బృందం సభ్యులు కౌన్సిలింగ్ నిర్వహించి తీసు కోవాల్సిన జాగ్రత్తలు, మందులను పంపిణీ చేశారు.

ఇద్దరి బైండోవర్

తిమ్మాజిపేట, మార్చి 21: ఎన్నికల కోడ్ అమలు నేప థ్యంలో మండలంలో ఇద్దరు పాత నేరస్తులను బైండోవర్ చేసినట్లు ఎస్సై నరేందర్‌రెడ్డి తెలిపారు. గురువారం తాసీల్దార్ మోహన్ ఎదుట వారిని బైండోవర్ చేసినట్లు ఆయన తెలిపారు.

ఉపాధిహామీ కూలీల బిల్లులు చెల్లించాలి

చారకొండ, మార్చి 21 : జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో భాగంగా గ్రామాల్లో పని చేస్తున్న కూలీలకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాలస్వామి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఉపాధి హామీకూలీల సమావేశంలో మాట్లాడారు. వేసవి ప్రారంభం కావడంతో ఎండలు తీవ్రంగా ఉన్నాయని, పనిచేస్తున్న ప్రదేశంలో కూలీలకు టెంట్లు, తాగు నీరు సౌకర్యాలు కల్పించాలన్నారు. కూలీల సమస్యలు పరిష్కరిం చకుంటే ఆందో ళన కార్యక్రమాలు చేపడుతామన్నారు.

పశువుల సంతకు వేలం

పెద్దకొత్తపల్లి, మార్చి 21: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో పశువుల సంతకు వేలంపాట నిర్వహించారు. రూ.2లక్షల32 వేలకు జి.బొక్కలయ్య వేలంపాటను దక్కించుకున్నట్లు కార్యదర్శి నాగశేషి తెలిపారు. అలాగే కూరగాయల వేలానికి ప్రభుత్వం సూచించిన ధరకు పాల్గొనక పోవడంతో వాయిదా పడిందని, ఈ నెల 23వ తేదీన వేలం నిర్వ హిస్తామని తెలిపారు.